



# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 09-07-2024 సంపుటి : 06 సంచిక : 293 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఏపీలో మహిళలకు నెలకు రూ.1500..



అమరావతి జూలై 08 రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో తామిచ్చిన హామీలను అమలు చేసేదిశగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెంచిన పింఛనును ప్రారంభించగా, డీఎస్సీ ప్రకటన వెలువడింది. ఉచితంగా ఇసుక ఇవ్వడం, నైపుణ్య గణన, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటిన్లపై వరుసగా నిర్ణయాలు తీసుకోవడంతోపాటు తాజాగా మరో కొత్త పథకాన్ని అమలు చేయబోతున్నారు. ఇది కూడా ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన పథకమే. 18 ఏళ్లు నిండి ఉండాలిఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిలకు నెలకు రూ. 1500 ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. దీనికి సంబంధించిన ఓ వార్త సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా త్వరలోనే మహిళలకు నెలకు రూ. 1500 ఇవ్వబోతున్నారని, దీనికి సంబంధించి అన్ని పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలనే ఆ వార్త సారాంశం. ప్రతి స్త్రీకి 18 సంవత్సరాల వయసు నిండాలని, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జన్మించిన తేదీకి సంబంధించిన ధ్రువపత్రం, ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నెంబరు, బ్యాంక్ అకౌంట్ కలిగివుండాలి. చంద్రబాబు ప్రభుత్వం ఈ పథకాన్ని వచ్చేనెల నుంచి అమలు చేయబోతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో జోరుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఎప్పుడు ప్రారంభించాలనే విషయమై ప్రభుత్వం నుంచి స్పష్టత రాలేదు. ఎన్నికల ప్రచారంలో సూపర్ సిక్స్ ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించారు. అందులో ఆడబిడ్డ నిధి కూడా ఉంది. 18 నుంచి 59 సంవత్సరాల్లోపు వయసున్న ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఇవ్వనున్నారు. దీనివల్ల ప్రతి కుటుంబంలో నిత్యావసరాలను కొనుగోలు చేసే బాధ తప్పుతుందని స్త్రీలు భావిస్తున్నారు. నిత్యావసరాల ధరలు రోజురోజుకు పెరిగిపోతుండటంతో ఈ రూ. 1500 తోనైనా కాస్తంత ఊపిరి పీల్చుకోవచ్చని మహిళలు భావిస్తున్నారు. ఆడబిడ్డ పథకం కింద అందించే రూ. 1500ను ప్రతి నెలా డీబీటీ పద్ధతిద్వారా లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలో వేస్తారు.

## ప్రజా శ్రేయస్సుకోసం మీరు చూపిన మార్గం మాకు శిరోధార్యం.. వైఎస్ జగన్ భావోద్వేగం



అమరావతి 08 : ఏపీ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి 75వ పుట్టినరోజు సందర్భంగా వైసీసీ చీఫ్ జగన్ భావోద్వేగానికి లోనయ్యారు. ప్రజా శ్రేయస్సుకోసం మీరు చూపిన మార్గం తమకు శిరోధార్యమన్నారు. జీవితాంతం మీరు పాటించిన క్రమశిక్షణ, చేసిన కఠోర శ్రమ, రాజకీయాల్లో మీరు చూపిన ధైర్యసాహసాలు తమకు మార్గమంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'నాన్నా మీ 75వ పుట్టినరోజు మా అందరికీ పండుగ రోజు. కోట్లాది కుటుంబాలు ఇవాళ మిమ్మల్ని జ్ఞాపకంచేసుకుంటున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మీ పుట్టినరోజున సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నారు. ప్రజా శ్రేయస్సుకోసం మీరు చూపిన మార్గం మాకు శిరోధార్యం. జీవితాంతం మీరు పాటించిన క్రమశిక్షణ, చేసిన కఠోర శ్రమ, రాజకీయాల్లో మీరు చూపిన ధైర్యసాహసాలు మాకు మార్గం. మీఆశయాల సాధనేలక్ష్యంగా, కోట్లాది కుటుంబాల క్షేమమే ధ్యేయంగా.. చివరివరకూ మా కృషి.' అని ఏపీ మాజీ సీఎం జగన్ పేర్కొన్నారు.

## అధికారులు సమయపాలన పాటించండి


### అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



విభారే న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 08-జిల్లా అధికారులు ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటనరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. పని విషయంలో తాను కఠినంగా వ్యవహరిస్తానని ఏ విషయాన్ని తేలికగా తీసుకోకుండా అధికారులందరూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రతి శాఖ సంబంధిత ఫైళ్లను ఈ ఆఫీస్ ద్వారానే పంపాలని అధికారులను ఆదేశించారు, తాను ఫైల్ లన్నింటినీ ఈ- ఆఫీస్ ద్వారానే పరిశీలించి క్లియర్ చేస్తానన్నారు. క్రింది స్థాయి గుమాస్తా నుండి పై స్థాయి అధికారి వరకు ఈ సైన్ తోనే ఫైల్ రావాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత కోర్టు కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థాయి కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ప్రతి కార్యాలయ పరిసర ప్రాంతాలు, కార్యాలయపు గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఎక్కడ పారిశుధ్య లోపం కనిపించరాదన్నారు. అధికారులు సెలవులో వెళ్ళవలసి వస్తే మూడు రోజులు ముందుగానే అనుమతి తీసుకుని సెలవులో వెళ్లాలని ఆమె సూచించారు. ×

## ముంబయిలో భారీ వర్షాలు..

### 50పైగా విమానాలు రద్దు..!



ముంబయి08 వానలకు రోడ్లపై వరద పోటెత్తుతున్నది. ఫలితంగా ట్రాఫిక్ జామవుతున్నది. అదే సమయంలో వర్షాల కారణంగా రైళ్ల రాకపోకలకు సైతం తీవ్రంగా అంతరాయం కలుగుతున్నది. వానల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి కుండపోత వర్షం కురుస్తున్నది. అర్ధరాత్రి ఒంటి గంట నుంచి ఉదయం 7 గంటల వరకు పలుచోట్ల 300 మిల్లీమీటర్లకు పైగా వర్షం నమోదైంది. భారీ వర్షాల కారణంగా ముంబైలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దాదర్ అతలాకుతలమైంది. ఇక్కడ రోడ్లపై నుంచి రైలు పట్టాల వరకు నీరు నిండిపోయింది. కార్లు రోడ్లపై నీటిలో తేలియాడుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (ఃఓఅ) సెలవు ప్రకటించింది. భారీ వర్షాలతో వెలుతురు లేని కారణంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం మధ్యాహ్నం 2.22 నుంచి 3.40 గంటల వరకు రన్‌వే కార్యకలా పాలను నిలిపివేసింది. దాంతో 50పైగా విమానాలను రద్దు చేయడంతో పాటు ఆయా విమా నాలను అహ్మదాబాద్, హైదరా బాద్, ఇండోర్‌కు మళ్లించారు. ఇదిలా ఉండగా.. వరద పరిస్థి తిని సమీక్షించేందుకు మహా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే డిజాస్టర్ కంట్రోల్ రూమ్‌లో ఉన్నత స్థాయి సమా వేశం నిర్వహించారు. ముంబ యి గార్డియన్ మంత్రి ఎంపీ లోధా, రిలీఫ్ అండ్ రిహాబిలి టేషన్ మంత్రి అనిల్ పాటిల్ సైతం హాజరయ్యారు. సమావే శంలో సీఎం షిండే మాట్లాడు తూ నిన్న రాత్రి నుంచి ముంబ యిలో300మిల్లీమీటర్ల వర్ష పాతంనమోదైందని తెలిపారు.

## జిల్లా పోలీసులకు "89ప్రజా ఫిర్యాదులు...- జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి




విభారే న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 08-నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో నంద్యాలజిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఫిర్యాదిదారుల నుంచి 89 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యాక్రమంలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు మొదలగునవి ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర, ,సూర్యమౌళి ,ఎస్పీ సీసీ నాగరాజు , పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పాదయాత్రతోనే కాంగ్రెస్ అధికారంలో వచ్చింది: రేవంత్

హైదరాబాద్: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రతోనే గతంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్ ఫొటో ఎగ్జిభిషన్‌ను సందర్శించారు. గాంధీ భవన్ లో రేవంత్ మీడియాతో మాట్లాడారు. వైఎస్ఆర్ స్ఫూర్తితోనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. రాహుల్‌కు వ్యతిరేకంగా వెళ్లే వారు వైఎస్ వారసులు కాదన్నారు. రాహుల్ ప్రధానిని చేస్తేనే పేదలకు సంక్షేమం అందుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ స్ఫూర్తితోనే సంక్షేమం, అభివృద్ధి, మూసీ ప్రక్షాళన చేపడుతామని రేవంత్ రెడ్డి వివరించారు. రాహుల్ పాదయాత్రతోనే పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ప్రశంసించారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసిన వారికి ఛైర్మన్ పదవులు ఇచ్చామని ప్రతికార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. టిపిసిసి అధ్యక్షుడిగా మూడో సంవత్సరాలు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నామని రేవంత్ తెలియాజేశారు.



## నీట్ పరీక్ష పేపర్ లీక్ నిజమే: సుప్రీంకోర్టు




హైదరాబాద్ జులై 08 అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నీట్ నిర్వహణలో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పలు పిటిషన్లపై సోమవారం ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నీట్ ప్రశ్నపత్రం లీకైన మాట నిజమేనని స్పష్టం చేసింది. అయితే.. ఎంతమందికి లీకైన పేపర్ చేరిందో స్పష్టత లేదని.. ఇది తేలాల్సి ఉందని చెప్పింది. పేపర్ లీక్‌తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందంటు న్నారని.. కానీ, ఈ అంశం 23 లక్షల మందితో ముడిపడిన అంశమని కోర్టు తెలిపింది. అన్ని విధాలుగా పరిశీలించాకే పేపర్ లీకేజ్ పై తుది తీర్పు వెల్లడించనున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది. తదుపరివిచారణనుగురువారానికివాయిదా వేసింది. కాగా, నీట్ పేపర్ లీక్ పై దేశవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తం చేశారు. నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# సంపాదకీయం

మంగళవారం 09-07-2024

## హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలు సెక్యులరిజమా..

హిందూ సాంస్కృతిక విలువలపై, హిందువుల ఆచార సాంప్రదాయాలపై, హిందూ దేవుళ్లు, దేవతలపై పనిగట్టుకుని, అవాకులు చవాకులు పేలడం దేశంలో ఇటీవల కాలంలో ఎక్కువైంది. తాజాగా కాంగ్రెస్ రాకుమారుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సంయమనం కోల్పోయి, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా హిందూ దేవుళ్ల ప్రస్తావన చర్చకు తీసుకొచ్చి దేశ ప్రజలను సంభ్రమాశ్చర్యాలకు గురి చేశారు..స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్రం తర్వాత కాంగ్రెసులోని చాలామంది నాయకులకు హిందువుల ఆచారాలు, సంప్రదాయాల పట్ల, హిందువుల ఆధ్యాత్మికత పట్ల నిర్లక్ష్య భావన ఉంది. దేశంలోని ప్రతి సమస్యకు హిందువుల ఆచార సంప్రదాయాలను కారణంగా చూపడం పరిపాటి అయిపోయింది. అందుకు కారణం లేకపోలేదు. ఈ దేశంలో మెజార్టీ ప్రజలైన హిందువుల ఆచార సంప్రదాయాలు ప్రధాన మైనారిటీ మతాలైన ఇస్లాం, క్రైస్తవ భావజాలానికి భిన్నంగా ఉంటాయి. అందుకే ముస్లింలను, క్రైస్తవులను వెనుకేసుకొచ్చి హిందువుల ఆచారాలను దూషించడం కానీ, ద్వేషించడం కానీ చేస్తే ముస్లింల, క్రైస్తవుల ఓట్లు గుండుగుత్తగా తమ పార్టీకి పడతాయని బీజేపీయేతర అన్ని పార్టీల నాయకులు తలపోయడం అలవాటుగా మారిందనేది అక్షర సత్యం. ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీ అయిన డీఎంకే నాయకుడు, రాష్ట్ర మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని అనుసరించే హిందువులను నీచ నికృష్టంగా తిట్టిపోశారు. ఆయన తాత కరుణానిధి ఏకంగా మర్యాదా పురుషోత్తముడైన శ్రీరామచంద్రుడ్ని నోటికొచ్చినట్లు మాట్లాడి, హిందువులపై తనకు ఉండే ద్వేషాన్ని వెళ్లగక్కారు. ఇక కాంగ్రెస్ పార్టీ చరిత్ర తిరగేస్తే రామాయణం ఒక కట్టు కథని, సుప్రీంకోర్టుకే అఫిడవిట్ దాఖలు చేసి, తన హిందూ వ్యతిరేక పైత్యాన్ని బయట పెట్టుకున్నది. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇందుకు భిన్నంగా ఉంటారని ఎందుకు అనుకోవాలి? బీజేపీ , ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లకు హిందూ సంస్కృతికి సంబంధించిన విషయాలు తెలియవని, వారు నిజమైన హిందువులు కాదని రాహుల్ గాంధీ తరచుగా మాట్లాడుతుంటారు. ఈ దేశాన్ని వ్యతిరేకించే వారి దృష్టిలో ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ వాళ్లు మంచివాళ్లు కాదేమో! ఎందుకంటే దేశ భద్రతకు, సమగ్రతకు ప్రమాదం వచ్చినప్పుడు గట్టిగా నిలబడేది వాళ్లే. కశ్మీర్ విలీనీకరణకు కశ్మీర్ రాజు హరి సింగ్‌ను ఒప్పించడం, శ్రీనగర్లో మన యుద్ధ విమానాలు దిగడానికి మంచు గడ్డలు తొలగించడం, శ్రీనగర్ లాల్ చౌక్‌లో పాకిస్తాన్ జెండాను తొలగించి, జాతీయ జెండాను ఎగరవేయడం , పోర్చుగీసు చెర నుండి గోవాను విముక్తి చేయించడంలో సైన్యానికి సహకరించడం, యుద్ధ సమయాల్లో సైన్యానికి ఫోర్టర్లుగా పనిచేయడం వంటి పనులు చేసే వాళ్లు నిజమైన హిందువులు ఎలా అవుతారు? పైగా కాశ్మీర్ లోయలో హిందువుల నరమేధాన్ని లౌకికవాద ముసుగు చేసుకున్న ఏ హిందూ రాజకీయ నాయకుడు ప్రశ్నించకున్నా బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లు నిలదీశారు కదా! 500 సంవత్సరాలుగా రావణకాష్టంగా మండిన అయోధ్య సమస్యను సులభంగా పరిష్కరించారు కదా! ఇలాంటి పనులు చేసిన వారు నిజమైన హిందువులు అవుతారా? ఈ విషయం భవిష్యత్తు చరిత్ర నిర్ణయించాలి. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా తొలిసారి ప్రసంగించారు రాహుల్ గాంధీ. ఈ క్రమంలోనే శివుడి ఫొటోని చూపించారు. దీనిపై స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సభలో ప్లకార్డులు, ఫొటోలు ప్రదర్శించడం నిషేధం అని తేల్చి చెప్పారు. ఇదే సమయంలో రాహుల్ గాంధీ రాజ్యాంగం గురించీ ప్రస్తావించారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తోందని మండి పడ్డారు. ఇది జరగకుండా తాము అండగా నిలబడతామని తేల్చి చెప్పారు. ఈ సమయంలోనే హిందూమతం గురించి మాట్లాడారు రాహుల్. బీజేపీ ఈ మతం పేరు చెప్పి అందరినీ భయపెడుతోందని మండిపడ్డారు. ఏ మతమైనా మనుషులకు ధైర్యం ఇస్తుందని వెల్లడించారు. ఇస్లాం, సిక్కు మతాల గురించి కూడా ప్రస్తావించారు. కొంత మంది తమను తాము హిందువులుగా ప్రచారం చేసుకుంటూ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, అలాంటి వాళ్లు అసలు హిందువులే కాదని తీవ్ర విమర్శలు చేశారు. హింసను ప్రేరేపించే వాళ్లను హిందువులు అని ఎలా అనగలమని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ స్పీచ్‌ని అడ్డుకున్నారు. హిందువులంతా హింసావాదులే అన్నట్టుగా మాట్లాడడం చాలా తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ హిందూ దేవుళ్లపైన చేసిన ప్రస్తావనను క్షుణ్ణంగా పరిశీలిస్తే దేశంలోని హిందువులు హింసావాదులనీ, విద్వేష కారకులనే అర్థం స్ఫురించక మానదు. ఈ విషయంలో ఆయన మాట మార్చి, బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లను ఉద్దేశించి, ఈ మాటలు అన్నానని ఎంత బుకాయించినా-హిందూ సమాజానికి ఆ మాటల అర్థం చేరిపోయింది. ఇక చివరగా హిందువులను మతపరంగా సంఘటితం చేసే పనిని ఎవరు చేసినా వారికి ఈ దేశంలో దూషణలు తప్పవు. ఈ పరిస్థితి భవిష్యత్తులో తీవ్రంగా ఉంటుంది.

# బీఆర్ ఎస్ విలీనమేనా,,,,ఏం జరుగుతోంది...

హైదరాబాద్, జూలై 8, (న్యూస్ పల్స్) తెలంగాణ కాంగ్రెస్ దూకుడు పెంచింది. బిఆర్‌ఎస్‌కు ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలని ప్లాన్ చేస్తోంది. అటు అసెంబ్లీలో ఇటు కౌన్సిల్ లో బిఆర్‌ఎస్ పక్షాన్ని కాంగ్రెస్‌లో విలీనం చేసుకోవాలని గట్టి కసరత్తు చేస్తున్నారు హస్తం పార్టీ నేతలు. ఆ దిశగా ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హస్తం గూటికి చేరారు. ఇంతకీ అసెంబ్లీ, మండలిలో బిఆర్‌ఎస్ ఎల్పీ విలీనం సాధ్యపడుతుందా? అన్నదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఏకంగా రెండు సభల్లోనూ బీఆర్‌ఎస్ సభా పక్షాన్ని కాంగ్రెస్‌లో విలీనం చేసుకోవడంపై ఫోకస్ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి అందుకు అనుగుణంగా పావులు కదుపుతున్నారు. ఐతే బీఆర్‌ఎస్ ఎల్పీ విలీనానికి కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలు ఎంతవరకు సఫలమవుతాయన్నదే చర్చకు దారితీస్తోంది. ఏదైనా పార్టీ సభాపక్షాన్ని విలీనం చేసుకోవాలంటే మూడింట రెండొంతుల బలం ఉండాలి. అదే ప్రతిపక్ష హోదా తీసేయడానికి మొత్తం సభ్యుల సంఖ్యలో పది శాతం ఆ పార్టీకి లేకుండా చేయాలి. అసెంబ్లీలో ప్రస్తుతం బీఆర్‌ఎస్‌కు 38 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో 26 మంది పార్టీని వీడితే శాసనసభాపక్షం విలీనం అయినట్లు ప్రకటించొచ్చు. అదేవిధంగా 119 స్థానాల అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీకి కనీసం 12 మంది సభ్యులు ఉండాలి. 12 మంది కన్నా తక్కువ ఉంటే ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వరు. ఐతే ప్రస్తుతం కాంగ్రెస్ ప్లాన్స్ గమనిస్తే బిఆర్‌ఎస్‌కు ప్రతిపక్ష హోదా లేకుండా ఏకంగా ఆ పార్టీ శాసనసభా పక్షాన్ని విలీనం చేసుకోవాలని చూస్తోంది. రాజ్యాంగంలోని షెడ్యూల్ 10 ప్రకారం శాసనసభాపక్షం విలీనం కావాలంటే మూడింట రెండొంతుల సభ్యులు మారాల్సిఉంది. గతంలో 2018 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకొని శాసనసభా పక్షాన్ని విలీనం చేసుకున్నట్లుగా ఇప్పుడు బిఆర్‌ఎస్ శాసనసభా పక్షాన్ని కూడా విలీనం చేసుకోవాలని చూస్తోంది. చట్టంలో ఉన్న ప్రొవిజన్స్‌ను అనుకూలంగా మార్చుకొని బీఆర్‌ఎస్ ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకోవాలని ఆలోచనలతో అడుగులు వేస్తోంది. ఒక పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు లేదా ఎమ్మెల్సీలు ఇతర పార్టీలోకి వెళ్తే.. పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తిస్తుంది. ఫిరాయింపుల చట్టం కింద పదవి కోల్పోవాల్సి వస్తుంది. అయితే ఒక పార్టీ శాసనసభాపక్షం విలీనమైతే ఫిరాయింపుల చట్టం నుంచి తప్పించుకోవచ్చు. 2018లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇదే చట్టం ఆసరాగా చేసుకుని 12 మంది బిఆర్‌ఎస్‌లో చేరి కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేశారు. ఇప్పుడు సేమ్ టు సేమ్ సీఎం రేవంత్ రెడ్డి ఇదే వ్యూహాన్ని అమలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్‌కు చెక్ చెప్పాలని చూస్తున్నారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఆరుగురు ఎమ్మెల్యేలు మాత్రమే చేరారు. బీఆర్‌ఎస్ ఎల్పీ విలీనం కావాలంటే ఇంకా 20 మంది చేరాల్సివుంటుంది. అంతమంది కాంగ్రెస్‌లో చేరతారా? లేదా? అన్నదే ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది. ఇక మండలిలో బిఆర్‌ఎస్ ఎల్పీ విలీనం కావాలంటే భారీ కసరత్తే చేయాల్సి ఉంటుంది. మండలిలో మొత్తం 40 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 38 మందే ఉన్నారు. గవర్నర్ కోటాలో రెండు ఖాళీలు ఉన్నాయి. ఈ రెండూ ప్రభుత్వం సిఫార్సు చేసిన వారికే దక్కే అవకాశం ఉన్నందున కాంగ్రెస్ ఖాతాలో పడటం ఖాయంగా చెబుతున్నారు. ఇక ప్రస్తుతం ఉన్న 38 మందిలో 29 మంది సభ్యులు బీఆర్‌ఎస్ వారే.. మండలిలో బిఆర్‌ఎస్ ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనం కావాలంటే ఆరుగురు నామినేటెడ్ ఎమ్మెల్యేలను తీసేసినా మిగిలిన 25 మంది బిఆర్ ఎస్ ఎమ్మెల్సీల్లో కనీసం 17 మంది కాంగ్రెస్లో చేరాల్సిందే. ఇప్పటి వరకు బీఆర్‌ఎస్ నుంచి 8 మంది ఎమ్మెల్సీలు మాత్రమే కాంగ్రెస్ పార్టీలో మారారు. పార్లమెంట్ ఎన్నికల కంటే ముందే కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. తాజాగా బస్వరాజు సారయ్య, ఎగ్గె మల్లేశం, బొగ్గవరపు దయానంద్, ఎంఎస్ ప్రభాకర్, భానుప్రసాద్, దండే విఠల్ కాంగ్రెస్‌లో గూటికి చేరారు. మండలిలో బిఆర్‌ఎస్ ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనం కావాలంటే ఇంకా 9 మంది ఎమ్మెల్సీలు చేరాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి మండలిలో కాంగ్రెస్‌కు అధికారికంగా నలుగురు సభ్యులు ఉండగా, కొత్తగా చేరిన ఎమ్మెల్సీలతో ఆ సంఖ్య 12కి చేరింది. ఇద్దరు ఇండిపెండెంట్లు, ఇద్దరు ఎంఐఎం సభ్యులు కూడా కాంగ్రెస్కే మద్దతు ఇస్తున్నారు. ఇక గవర్నర్ కోటా వచ్చే ఇద్దరుతో కలిపితే మండలిలో కాంగ్రెస్ బలం 18కి చేరుతుంది. మండలిలో బిల్లులు పాస్ కావాలంటే కాంగ్రెస్‌కు ఇంకా ముగ్గురు ఎమ్మెల్సీలు అవసరమవుతారు. భవిష్యత్‌లో ఏర్పడే ఖాళీలతో ఈ బలం సంపాదించుకోవచ్చు. కానీ, కాంగ్రెస్ లక్ష్యం మాత్రం బీఆర్‌ఎస్ సభాపక్షాన్ని విలీనం చేసుకోవడమే అన్నట్లు కదులుతోంది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ వ్యూహాన్ని నిలువరించేందుకు బీఆర్‌ఎస్ కూడా ప్రతివ్యూహాలను రచిస్తోంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు కొందరు పార్టీని వీడినా, సభాపక్షం విలీనమయ్యే పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. పార్టీ వీడుతారని అనుమానం ఉన్న వారిని మాజీ సీఎం కేసీఆర్ స్వయంగా పిలిచి మాట్లాడుతున్నారు. ఇప్పటికే ఒకరిద్దరు ఎమ్మెల్యేలు పార్టీ మారతారనే ప్రచారం జరుగుతున్నా, అధినేతతోపాటు బీఆర్‌ఎస్ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్‌రావు మాట్లాడటంతో వారు పునరాలోచనలో పడినట్లు చెబుతున్నారు. ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ నిర్వహించగా, ఆరుగురు గైర్హాజరయ్యారు. వీరు ఏ కారణం చేత కేసీఆర్‌తో సమావేశానికి హాజరుకాలేదో అన్న విషయాన్ని ఆరా తీస్తోంది పార్టీ. గైర్హాజరు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారా? లేక వ్యక్తిగత కారణాల వల్లో.. సమయం లేక రాలేకపోయారా? అన్నది తేలాల్సివుంది. మొత్తానికి పార్లమెంట్ ఎన్నికల తర్వాత కూడా తెలంగాణ రాజకీయం వాడివేడిగా కొనసాగుతుండంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న టెన్షన్ గులాబీ పార్టీని వెంటాడుతోంది. మరోవైపు కాంగ్రెస్‌లో వలసలపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చేరికను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వ్యతిరేకించగా, ఆయనను పార్టీ పెద్దలు సముదాయించారు.

## గౌరవ డాక్టరేట్ అవార్డు కు ఎంపికైన వీరభద్రాచారి

### ఆయుర్వేద వైద్య సేవలకు గాను ఈ నెల 20న ఢిల్లీలో అవార్డు ప్రధానం

ఖమ్మం, జూలై 8, ఆయుర్వేదంలో విశిష్ట సేవలు అందించి నందుకు గాను ఖమ్మం జిల్లాకు చెందిన రామడుగు వీరభద్రాచారి కి ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్, న్యూఢిల్లీ వారిచే గుర్తింపు పొంది, గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక అయ్యారు. ఖమ్మంలోని వీడిఓస్ కాలనీకి చెందిన రామడుగు వీరభద్రాచారి పారంపర్య ఆయుర్వేద వైద్యునిగా నిరుపేద, మధ్య తరగతి వర్గాలకు దాదాపు 430 మందికి సురక్షిత కాన్పుల వైద్య సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఈనెల 20న ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ వారిచే న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా, రఫీ మార్గ్ లో వీరభద్రాచారి కి అవార్డు ప్రధానం చేయనున్నారు. వీరభద్రా చారి 1984లో గ్రామ అధికారి పట్వారి గా, 2000 సంవత్సరంలో రెవెన్యూ గ్రామ పరిపాలన అధికారి గాను, గ్రామ అభివృద్ధి అధికారి గాను, 2017లో రిజర్వ్ పంచాయతీ అధికారి గాను వివిధ హోదాలలో ఆయన విధులు నిర్వహించారు. 2015లో ఆయన పదవి విరమణ పొందారు. అలోపతి వైద్యం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వంశ పారంపర్యం గా వైద్య సేవలను కొనసాగిస్తూ ఉండేవారు. ఆయన చేసిన సేవలకు గాను గతంలో సంగం అకాడమీ వారిచే నేషనల్ యూనివర్సిటీ అవార్డు, ది టార్గెట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారిచ్చే రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రైడ్ అవార్డు 2024, విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వారిచే విశ్వకర్మ లెజెండరీ అవార్డు, హాస్యం ఆర్టిస్ట్ యూనియన్ వారిచే గౌరవ డాక్టరేట్ అవార్డు లను పొందారు. రామభద్ర ఆయుర్వేద మూలిక యోగ పీఠం ఖమ్మం వారిచే ప్రతి 27 రోజులకు ఒకసారి పుష్యమి నక్షత్రం రోజున 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఆయుర్వేద ఇమ్యూనికేషన్ స్వర్ణ బిందు ప్రాశన ఉచిత చుక్కల మందును అందిస్తూ వస్తున్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల వీరభద్రాచారిని పలువురు అభినందిస్తున్నారు.

## రాజకీయాలకతీతంగా ప్రజాసేవ చేస్తా

### - సీపీఎం, (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యాలయాల సందర్శనలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### - సాయిబాబా ఆలయంలో పూజలు, కరుణగిరి చర్చిలో ప్రార్థనలు

ఖమ్మం:రాజకీయ పార్టీలకతీతంగా ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, అందరివాడిగా ఉండి తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఉదయం ఆయన నగరంలోని వీడీవోస్ కాలనీలో సాయిబాబా దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం కరుణగిరిలోని ఫోర్త్ ఎంప్లాయీస్ చర్చిని సందర్శించి అక్కడ ప్రార్ధన చేశారు. ఆ తర్వాత సీపీఎం, సీపీఐ(మాస్ లైన్) ప్రజాపంథా జిల్లా కార్యాలయాలకు వెళ్లి ఎన్నికలప్పుడు తనకు మద్దతునిచ్చి భారీ విజయానికి సహకరించినందుకు ఆ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు ఎంపీ కి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..తన గెలుపును.. అందరి విజయంగా భావిస్తానని కృతజ్ఞతలు తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థిగా ప్రజాస్వామ్య పరిరక్షణకు తనవంతుగా లోక్ సభలో గళం విప్పుతానని అన్నారు. లోక్ సభ లో ప్రతిపక్ష హోదాలో ఉన్న తాము రాహుల్ గాంధీ నేతృత్వంలో ముందుకు సాగుతామని తెలిపారు. ఓ ఎంపీగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా కలిసి విన్నవించొచ్చని అభయం ఇచ్చారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ..నిరంకుశ బీజేపీని నిలువరించేందుకు ఇండియా కూటమికి మద్దతు ఇచ్చామని, భవిష్యత్తులోనూ ప్రజా వ్యతిరేక పోరాటాలలో కలిసి వస్తామని అన్నారు.

## తిట్లు ఆరోపణలు బంద్ చేద్దాం

### అభివృద్ధిపై ఫోకస్ పెడదాం
### కేంద్ర రాష్ట్రాల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం
### కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత తీసుకుంటా
### గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర దేశాభివృద్ధి
### ఏ కుల సంఘమైనా ఆ కుల పేదలను ఆదుకుంటేనే ఆ సంఘాలకు మనుగడ
### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..!

రాజన్న సిరిసిల్ల,జూలై 8, సిరిసిల్లలో మున్నూరుకాపు సంఘ కళ్యాణ మండపం అభివృద్ధి పనులకు శంకుస్థాపన"ఎన్నికలైపోయినయ్. ఇకపై ఒకరినొకరు తిట్టుకోవడం బంద్ చేద్దాం. రాజకీయ విమర్శలు, ఆరోపణలను పక్కనపెట్టి అభివృద్ధిపైనే ఫోకస్ చేద్దాం. కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం. గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం దేశం అభివృద్ధి సాధ్యం. ఈ విషయం కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత నేను తీసుకునేందుకు సిద్ధం" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సిరిసిల్లకు విచ్చేసిన బండి సంజయ్ కు బీజేపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్నూరుకాపు సంఘ కళ్యాణ మండపానికి విచ్చేసి రూ.10 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కళ్యాణ మండపం ఆవరణలో మొక్క నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ ను సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే..కుల సంఘం ఆఫీస్ ను నిర్మిస్తే ఆ సంఘంలోని నాయకులకే ఉపయోగపడుతోంది. కానీ కుల సంఘాల తరపున కళ్యాణ మండపాలు నిర్మిస్తే ఆ కులంలోని ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతోంది. ఇలాంటి వాటికి మాత్రమే ఎంపీ లాడ్స్ నిధులిస్తున్నా ఏ కుల సంఘమైనా సరే. ఆ కులంలోని పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకున్నప్పుడు మాత్రమే కుల సంఘాలకు మనుగడ ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. నేను మీలో ఒకడిని, మున్నూరు కాపు సంఘం చేపట్టే ప్రజోపయోగ పనులకు తనవంతు పూర్తి సహాయ సహకారాలందించేందుకు సిద్దంగా ఉన్నా. మున్నూరుకాపు సంఘం పెద్దల ప్రతిపాదన మేరకు కంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరిస్తా. రెండోసారి ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించడంలో సిరిసిల్ల జిల్లా ప్రజల భాగస్వామ్యం ఉంది. రెండోసారి గెలవడంవల్లే మోదీ కేబినెట్ లో చోటు దక్కింది. జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు క్రుషి చేస్తా. కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్యం రవాణా జాతీయ రహదారులు, రైల్వేశాఖలతోపాటు సంక్షేమ రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఆయా రంగాల నుండి నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. కానీ ఒక్కటి గుర్తుంచుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. కేంద్ర ప్రభుత్వం తరపున రాష్ట్రానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించే బాధ్యత నేను తీసుకుంటా. ఎన్నికలైపోయినయ్. ఇకపై ఒకరినొకరు తిట్టుకోవడం బంద్ చేద్దాం. రాజకీయ విమర్శలు, ఆరోపణలను పక్కనపెట్టి అభివృద్ధిపైనే ఫోకస్ చేద్దాం. కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధ్యం. ఈ విషయం కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత నేను తీసుకునేందుకు సిద్ధం. అందరూ సహకరించాలని కోరుతున్నా.

## రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమో.. సర్కస్ కంపెనో అర్థం కావడం లేదు : వై.సతీష్ రెడ్డి

హైదరాబాద్ : రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమో.. సర్కస్ కంపెనీనో అర్థం కావడం లేదని రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి విమర్శించారు. సోమవారం పలు కార్పొరేషన్లకు చైర్మన్స్‌ను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..35 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమి స్తున్నట్టు పాత తేదీతో జీవో ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన ఓ పద్ధతి పాడు లేకుండా ఉంటుందనడానికి ఇదే నిదర్శనం అన్నారు. సర్కారు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నప్పుడు అలా చేయకుండా చూడాల్సిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ చైర్మన్లను నియమిస్తూ మార్చి నెల 15వ తేదీతో జీవో ఇవ్వడమే దీనికి నిదర్శనం. ఇవాళ జీవోలు బయటకు ఇచ్చారు. ఒక వేళ మార్చి 15వ తేదీనే జీవో ఇచ్చి ఉంటే ఇప్పటి దాకా ఎందుకు బయటకు రాలేదు. ప్రభుత్వ వెబ్ సైట్‌లో ఎందుకు పొందుపరచలేదని నిలదీశారు. నాలుగు నెలలుగా వీళ్లు బాధ్యతలు ఎందుకు తీసుకోలేదు. ఇప్పుడు బాధ్యతలు తీసుకుని నాలుగు నెలల వేతనాలు తీసుకుంటారా.? ప్రజల సొమ్ముని మీ పార్టీ నేతల జేబుల్లోకి మళ్లించుకుంటారా.? ఏ పని చేయ కుండా జనం సొమ్ము దోచుకుంటారా.? లేకపోతే జీవో ఇప్పుడే ఇచ్చి పాత తేదీ వేశారా.? రాష్ట్ర ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు.. ఇది రాష్ట్ర కాంగ్రెస్‌లోని అంతర్గత గొడవలకు ఈ కేటాయింపులు అద్దం పడుతున్నాయన్నారు. పదవుల పంపకాల విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు కాబట్టే ఇన్ని రోజులు ఆపారు. ఢిల్లీ వెళ్లి కుస్తీ పట్టారు. ముఖ్యమంత్రి, మంత్రుల మధ్యే కార్పొరేషన్ పదవుల కోసం ఫైటింగ్ నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. అందుకే ఇన్ని రోజుల పాటు జీవోలు దాచిపెట్టారు. మరోవైపు.. కాంగ్రెస్ సర్కారు పూర్తికాలం ఉంటుందో లేదోననే భయం ఆపార్టీకి పట్టుకుంది. అందుకే హడావుడిగా జీవోలు ఇచ్చినట్టుగా కనిపిస్తుంద న్నారు. పదవీకాలం ఎక్కువ చూపించుకుని, తమవాళ్లకు జీతాల పేరుతో ప్రజాధనాన్ని దోచిపెట్టడానికే ఇదంతా చేస్తున్నారని విమర్శించారు.

# 99 నియోజకవర్గాల్లో నేతల కరువు

## మార్చిన వారిలో ఒక్కరే గెలుపు

విజయవాడ, జూలై 8, వైసీపీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్మెల్యేలను మార్చుతూ? సిట్టింగ్‌ల స్థానంలో కొత్త ఇన్‌చార్జులను నియమించిన వైసీపీ? ఇప్పుడు ఆయా నియోజకవర్గాల్లో నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటుందా? ప్రజా వ్యతిరేకత ఉందని? ఎమ్మెల్యేల గ్రాఫ్ బాగాలేదని సిట్టింగ్‌లకు ఎసరు పెట్టి చేసిన ప్రయోగం వికటించింది. మళ్లీ అధికారం వస్తుందని? కొద్ది మంది ఎమ్మెల్యేలను మార్చితే సరిపోతుందని? అధికారాన్ని పార్టీ గుమ్మంలోనే కట్టేసుకోవచ్చన్న ప్లాన్ బెడిసికొట్టింది. దాదాపు 99 చోట్ల మార్పు చేసేంతవరకు వెళ్లింది. ఇక్కడి వారిని అక్కడికి అక్కడి వారిని వేరేచోటకి మార్చేసింది వైసీపీ. ఎందుకు మార్చుతున్నారో? ఏ ప్రాతిపదిక మార్పులు చేస్తున్నారో కూడా ఎవరికీ చెప్పకుండా కేవలం సర్వేలు సాకుగా చూపి ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులకు స్థాన చలనాలు కల్పించారు వైసీపీ అధినేత జగన్. ఇలా మారిన ఎమ్మెల్యేల్లో ఒక్క రాజంపేట నియోజకవర్గంలో తప్ప మరెవరూ ఈ ఎన్నికల్లో గెలవలేదు. అంటే మొత్తంగా వైసీపీ అధినేత చేసిన ప్రయోగం విఫలమైనట్లేనని చెప్పొచ్చు. ఐతే ఎన్నికల ఫలితాల తర్వాత ఈ ఎపిసోడ్ ముగిసిపోయిన అధ్యాయంగా తీసిపారేసినా? తాజా పరిణామాలు క్యాడర్‌లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. డిసెంబర్ నుంచి ఏప్రిల్ మధ్య 8 విడతల్లో సుమారు 99 చోట్ల మార్పులు చేశారు. ఒక్క శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు మినహాయిస్తే?. రాష్ట్రంలో మిగిలిన అన్ని జిల్లాల్లోనూ ఎమ్మెల్యేల బదలీలు చేశారు సీఎం జగన్. డిసెంబర్‌లో మాజీ మంత్రులు విడదల రజని, ఆదిమూలపు సురేశ్, మేరుగ నాగార్జునలతోపాటు సుమారు 11 మందితో మొదలైన మార్పుల ప్రక్రియ ఓ ప్రహసనంగా కొనసాగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా అద్దంకిలో వైసీపీ పరిస్థితి దయనీయంగా తయారైంది. ఈ నియోజవకర్గానికి ఇన్‌చార్జిగా బాచిన కృష్ణచైతన్య ఇన్‌చార్జిగా ఉండేవారు. ఎన్నికలకు ముందు ఆయనను తప్పించి హనిమారెడ్డికి సమన్వయకర్త బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల తర్వాత హనిమారెడ్డి ఎక్కడున్నారో కూడా తెలియడం లేదని కార్యకర్తలు చెబుతుండగా, కృష్ణచైతన్య ఎన్నికలకు ముందే టీడీపీలో చేరారు. ఇదేవిధంగా ఇదే జిల్లాలోని పర్చూరు నియోజకవర్గం పరిస్థితి తయారైంది. ఈ నియోజకవర్గానికి చీరాలకు చెందిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను ఇన్‌చార్జిగా తొలుత నియమించారు. ఎన్నికల సమయంలో ఆయనకు టికెట్ నిరాకరించి? చీరాలకే చెందిన యడం బాలాజీని అభ్యర్థిగా పోటీపెట్టారు. ఐదేళ్లుగా రాజకీయాలకు దూరంగా ఉంటూ విదేశాల్లో వ్యాపారాలు చేసుకుంటున్న బాలాజీ ఎన్నికల తర్వాత మాయం అయ్యారు. మళ్లీ ఆయన ఎప్పుడు నియోజకవర్గానికి వస్తారో తెలియని పరిస్థితి కనిపిస్తోంది. అదేవిధంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజినిని గుంటూరు వెస్ట్‌కు మార్చారు. ఈ స్థానం నుంచి గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడిని పోటీకి పెట్టారు. ఈ ఇద్దరూ ఇప్పుడు చిలకలూరిపేటను వదిలేశారు. ఇదేవిధంగా చిత్తూరు జిల్లాలోనూ కొన్ని నియోజకవర్గాలు నాయకత్వ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఇక విశాఖ జిల్లాలో అనకాపల్లి నుంచి పోటీ చేసిన మలసాల భరత్‌కుమార్? ఎన్నికల ముందు వరకు విదేశాల్లో వ్యాపారం చేసేవారు. ఓటమి తర్వాత ఆయన ముఖమే కనిపించడం లేదని అక్కడి కార్యకర్తలు చెబుతున్నారు. ఇక పాయకరావుపేటలో హోంమంత్రి అనిత చేతిలో ఓడిపోయిన కంబాల జోగులు ఆచూకీ కూడా తెలియడం లేదంటున్నారు స్థానిక కార్యకర్తలు. జోగులు విజయనగరం జిల్లా రాజాం ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచారు. మూడోసారి మళ్లీ అదేస్థానం నుంచి పోటీచేయడానికి చాన్స్ ఇవ్వలేదు వైసీపీ అధినాయకత్వం. ఆయనకు గ్రూప్-1 ఆఫీసర్‌ను బదలీ చేసినట్లు ఏకంగా 200 కిలోమీటర్ల దూరం ఉన్న పాయకరావుపేటకు పంపారు. ఎన్నికలకు నెల రోజుల ముందు పాయకరావుపేట వచ్చిన జోగులు.. ఎన్నికలు ముగిసిన తర్వాత మళ్లీ అటువైపు కనిపించలేదట? ఇలానే గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో మాజీ మంత్రులు ఆదిమూలం సురేశ్, మేరుగ నాగార్జునను స్థానాలు మార్చారు. వీరితోపాటు కొండెపి నియోజకవర్గానికి చెందిన అశోక్‌బాబును గుంటూరు జిల్లా వేమూరు తీసుకువచ్చారు. వీరు మళ్లీ పాత స్థానాలకు వెళ్లాలా? లేక కొత్త బాధ్యతల్లోనే కంటిన్యూ అవ్వాలో తేల్చుకోలేకపోతున్నారు. ఇదేవిధంగా విశాఖ నార్త్‌లో పోటీచేసిన కేకే రాజు తన కార్యాలయాన్ని ఎత్తేసి? పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో మాజీ మంత్రి చెల్లబోయిన వేణుది విచిత్ర పరిస్థితి. ఈయన స్వస్థలం అమలాపురం కాగా, కాకినాడ నుంచి పోటీ చేయాలని భావించారు. కానీ, 2019 ఎన్నికలల్లో రామచంద్రాపురం టికెట్ ఇచ్చి గెలిపించింది వైసీపీ. దీంతో అక్కడే సొంత ఇల్లు కట్టుకున్నారు వేణు. ఐతే ఐదేళ్లు తిరిగేసరికి మళ్లీ ఆయనను రాజమండ్రి రూరల్ పంపారు. ఈ స్థానంలో ఓటమితో ఆయన ఏ నియోజకవర్గం చూసుకోవాలో తేల్చుకోలేకపోతున్నారు. ఇలా వైసీపీ చేసిన మార్పులతో ఏర్పడిన గందరగోళం ఇప్పటికీ కొనసాగుతోంది. ఓటమి తర్వాత మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులతో మాజీ సీఎం జగన్ సమీక్షించారు. ఆ సందర్భంలో కూడా ఈ సమస్యను కనీసం చర్చించలేదు. వచ్చిన వారికి ధైర్యం చెప్పి పంపారే కానీ, ఇన్‌చార్జులు కనిపించని నియోజకవర్గాలపై కనీసం చర్చించలేదు. పరిస్థితులు ఇలానే కొనసాగితే? సుమారు 70 నుంచి 80 నియోజకవర్గాల్లో క్యాడర్‌ను కాపాడుకోవడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఇడుపులపాయ లో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

కడప,దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి వైయస్సార్ ఘాటు వద్ద మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైయస్ విజయమ్మ, వైయస్ భారతి రెడ్డి, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నివాళర్పించారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు మాజీ మంత్రులు ఉషశ్రీ మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, రఘురాం రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, గోవింద్ రెడ్డి, రమేష్ యాదవ్, అరకు ఎంపీ తనుజా రాణి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ రెడ్డి,వైసిపీ రాష్ట్ర నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యనీ వెంకట సుబ్బారెడ్డి తో పాటు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు

# పక్కాగా అమరావతి చట్టం...

విజయవాడ, జూలై 8,రాజధాని అమరావతి చట్టం అత్యంత పకడ్బందీగా తయారు చేయాలని నిర్ణయించారు సీఎం చంద్రబాబు? తన మానస పుత్రిక రాజధాని అమరావతి నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు పకడ్బందీగా అడుగులు వేస్తున్నారు. గత ప్రభుత్వ తీరుతో దెబ్బతిన్న రాజధాని అమరావతికి భవిష్యత్‌లోనూ ఎలాంటి ముప్పు వాటిల్లకుండా పక్కగా స్కెచ్ వేస్తోంది చంద్రబాబు ప్రభుత్వం. ఇప్పటికే సీఆర్‌డీఏ చట్టంతో రాజధాని ప్రణాళికలను సమర్థంగా తయారుచేసిన ప్రభుత్వం?. రాజధాని తరలింపు అనే ఆలోచన భవిష్యత్‌లో కూడా ఎవరికీ రాకుండా ఉండేలా? రాష్ట్రానికి అమరావతి ఒక్కటే ఏకైక రాజధానిగా ఉండేలా చట్టం తేవాలని భావిస్తున్నారు. ఇందుకోసం అమరావతి పరిరక్షణ చట్టం చేయాలని భావిస్తున్నారు సీఎం చంద్రబాబు? ఢిల్లీ టూర్‌లో ఉన్న చంద్రబాబు?. ప్రధాని మోదీతో ఇప్పటికే తన ఆలోచనలు పంచుకున్నట్లు సమాచారం. ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి? దశ, దిశ మారాలంటే అమరావతి చట్టం చేయడం ఒక్కటే మార్గమని భావిస్తున్నారు చంద్రబాబు. దేశంలో అమరావతి లాంటి రాజధానిని కదపాలని గత ప్రభుత్వంలో మాత్రమే తొలిసారిగా జరిగిందని వివరించిన బాబు? భవిష్యత్తులో ఎవరైనా రాజధానిని కదపడానికి వీలు లేకుండా దేశంలోనే రాజధానుల కోసం ప్రత్యేక చట్టం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సీఎం చంద్రబాబు ఈ వ్యాఖ్యలతో రాజధాని కోసం పకడ్బందీ స్కెచ్ రెడీ అవుతున్నట్లు స్పష్టమవుతోంది. కేవలం ఏపీకి మాత్రమే కాదు దేశంలో ఇతర రాష్ట్రాల్లోనూ ఇలాంటి ప్రయత్నాలు జరగకూడదని.. అమరావతి రాజధాని వివాదం ఒక గుణపాఠంగా మారిందని భావిస్తున్నారు చంద్రబాబు. అమరావతి రాజధాని శాశ్వతంగా అక్కడే ఉండేలా ప్రత్యేక చట్టం చేయడం ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారమనే నిర్ణయానికి వచ్చారు చంద్రబాబు. అమరావతిని ఎన్ని తరాలు గడచినా ఎక్కడికీ తరలించకుండా ఉండేలా చర్యలు తీసుకుంటేనే పెట్టుబడిదారులు వస్తారని, రాష్ట్రం బాగుపడుతుందని భావిస్తున్నారు సీఎం. ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ అమరావతిని గాలికొదిలేయడం వల్ల?. 2019కి ముందు అమరావతిలో స్థాపించాల్సిన పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయి. దీంతో అమరావతితోపాటు రాష్ట్రం కూడా అభివృద్ధిలో వెనుకబడిందనే అభిప్రాయం ఉంది. అమరావతి రాజధాని పనులు కొనసాగించి ఉంటే ఇప్పటికే ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చెందేది. ఐదేళ్ల పాటు రాజధాని పనులు పెండింగ్‌లో పడిపోవడంతో పెట్టుబడులు పెట్టేవారు కూడా అమరావతిని విడిచి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోంది. ఇక ఇప్పుడు చంద్రబాబు ఇచ్చే భరోసాతో ఆయా సంస్థలు మళ్లీ వద్దాం అనుకున్నా? భవిష్యత్‌లో అమరావతిపై ఎలాంటి వివాదం తలెత్తకుండా? అమరావతి మాత్రమే రాజధానిగా ఉంటుందని వారికి అభయం ఇచ్చేలా చట్టం చేయాలని భావిస్తున్నారు చంద్రబాబు. రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయిందనే కారణంతోనే ప్రజలు తమను తిరస్కరించారన్న విషయాన్ని గ్రహించని వైసీపీ నేతలు ఇప్పటికీ మూడు రాజధానులకు అనుకూలంగా ప్రకటనలు చేయడం రాజధాని వాసులతోపాటు, చంద్రబాబును ఆందోళనకు గురిచేస్తోంది. వైసీపీ సీనియర్ నేత బొత్స, మాజీ మంత్రి ఆదిమూలపు సురేశ్ వంటివారు అమరావతి వ్యతిరేక ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటికీ వైసీపీ స్టాండ్ మారనందున రాజధాని చట్టంతోనే అమరావతికి రక్షణ కల్పించాలనే గట్టి నిర్ణయం తీసుకునేలా చంద్రబాబు పావులు కదుపుతున్నారు

# ఆశల పల్లకీలో వర్మ...

కాకినాడ, జూలై 8, పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా? ఎన్నికల తర్వాత ఈ డైలాగ్ ఎంతో ఫేమస్ అయింది కదా? మరి ఆ పిఠాపురం గెలిపించిన నాయకుడు ఎంత ఫేమస్ అయివుండాలి. జనసేనాని పవన్‌కల్యాణ్ గెలుపు బాధ్యతలను తన భుజాన వేసుకుని పనిచేసిన నాయకుడే ఎస్వీఎస్ఎన్ వర్మ. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే. తెలుగుదేశం పార్టీకి చెందిన వర్మ అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీ చేయాలని అనుకున్నారు. 2019 ఎన్నికల్లో ఓటమిని తట్టుకుని ఐదేళ్లుగా నియోజకవర్గాన్ని, కార్యకర్తలను కనిపెట్టుకుని పనిచేశారు. టీడీపీ ఈజీగా గెలుస్తుందనుకున్న సీటు పిఠాపురం. కానీ, జనసేనాని పవన్‌కల్యాణ్ నిర్ణయంతో వర్మ ఆశలు గల్లంతయ్యాయి. గత ఎన్నికల్లో భీమవరం, గాజువాక నుంచి పోటీ చేసిన పవన్? ఈ సారి పిఠాపురం నుంచి పోటీ చేయాలని భావించారు. కూటమిలో కీలకనేత పవన్ నిర్ణయాన్ని టీడీపీ అంగీకరించాల్సి వచ్చింది. ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించిన వర్మకే పవన్‌ను గెలిపించే బాధ్యత అప్పగించింది. తొలుత టీడీపీ అధిష్టానం నిర్ణయాన్ని స్థానిక కేడర్ వ్యతిరేకించినా, వర్మ మాత్రం చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేశారు. అధినేత ఆదేశాలతో పవన్ గెలుపునకు శక్తివంచన లేకుండా పనిచేశారు. ఇక పిఠాపురంలో పవన్‌ను కట్టడి చేయాలని అప్పటి అధికార పార్టీ వైసీపీ ఎన్నో ప్రయోగాలు చేసింది. కానీ, స్థానికంగా వర్మ అన్నింటిని ఒక్క చేత్తో ఎదుర్కొన్నారు. పవన్ గ్లామర్?. తన రాజకీయ వ్యూహాలతో పిఠాపురంలో భారీ విజయం సాధించి పెట్టారు. పవన్‌ను అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని సవాల్ చేసిన వైసీపీకి మైండ్‌బ్లాక్ అయ్యేలా ఏకంగా 70 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారు. ఇదే పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చింది. రాష్ట్రంలో ప్రతి టీడీపీ కార్యకర్త, జనసైనికుడు కూడా వర్మ త్యాగాన్ని గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. ఇదే సమయంలో వర్మకు ఏ పదవి ఇస్తారా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం కొలువుదీరి నెలరోజులు కావస్తుండటంతో వర్మకు ఇచ్చే పదవిపై విస్తృత చర్చ జరుగుతోంది. తాజాగా ఎన్నికలు జరుగుతున్న రెండు ఎమ్మెల్సీ పదవుల్లో ఒకటి వర్మకే అన్న ప్రచారం జరిగింది. ఎన్నికల ముందు చంద్రబాబు కూడా వర్మకు రాష్ట్రంలో మొదటి ఎమ్మెల్సీ పదవి వర్మకే ఇస్తామన్న మాటిచ్చారు. కానీ, తొలి విడతలో వర్మకు చాన్స్ దక్కలేదు. దీంతో వర్మకు ఇచ్చే పదవిపైనే చర్చ ఎక్కువగా జరుగుతోంది. తొలి విడత ఎమ్మెల్సీ అవకాశాన్ని వర్మ వదులుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం రెండేళ్ల కాలపరిమితికి ఎన్నిక జరుగుతోంది. ఈ పదవిని వర్మ తీసుకుంటే మరోసారి చాన్స్ వచ్చే అవకాశం ఉంది. కానీ, ఈ అవకాశం కన్నా తన నియోజకవర్గానికి మేలు జరగాలన్నదే తొలి ప్రాధాన్యంగా తీసుకున్నారట వర్మ. ఏలేరు రెండో దశ విస్తరణకు నిధులు విడుదల చేయాలని అటు ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు?. సిట్టింగ్ ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కోరారట వర్మ. తన పదవి కన్నా, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అడగటంతో ఇద్దరు అధినేతలు ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారంటున్నారు. వర్మ బాధ్యతలను అభినందిస్తూనే?. తగిన గౌరవం ఇచ్చేలా వర్మకు నామినేటెడ్ పోస్టులో నియమించాలని చూస్తున్నారట? ఎన్నికల్లో వర్మకు ఇచ్చిన మాట ఒక్కటే కాకుండా.. క్షత్రియ సామాజికవర్గానికి తగినన్ని సీట్లు కేటాయించలేకపోయారని టీడీపీ వర్గాల సమాచారం. ఇటు వర్మ.. అటు క్షత్రియ సామాజికవర్గానికి ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా ఎమ్మెల్సీ అవకాశంతోపాటు ఏదైనా కార్పొరేషన్‌కు చైర్మన్‌గా నియమించాలని సీఎం నిర్ణయించినట్లు సమాచారం. డిప్యూటీ సీఎం పవన్ సైతం వర్మ కృషిని, త్యాగాన్ని గుర్తు చేస్తూ తగిన గౌరవం కల్పించాల్సిందిగా సీఎం చంద్రబాబుకు సూచించారని తెలుస్తోంది. మొత్తానికి అధినేతల ఇద్దరి ఆశీస్సులు ఉన్న వర్మను ఏ పదవి వరించబోతోందోననేదే ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది.

# తాడిపత్రిలో టెన్షన్...టెన్షన్




అనంతపురం, జూలై 8, తాడిపత్రిలో టెన్షన్ వాతావరణ ఇప్పట్లో తగ్గేటట్లు కనిపించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజు, మరుసటి రోజు చెలరేగిన అల్లర్లతో జేసీ కుటుంబం, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి కుటుంబ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో జేసీ, కేతిరెడ్డిలను తాడిపత్రికి వెళ్లొద్దంటూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పోలింగ్ మరుసటి రోజు నుంచి ఈ రెండు కుటుంబాలు హైకోర్టు ఆదేశాలతో తాడిపత్రిలోకి నో ఎంట్రీ బోర్డు పడింది. ఆఖరికి ఎమ్మెల్యేగా గెలిచిన జేసీ అస్మిత్ రెడ్డి కూడా తాడిపత్రిలోకి వెళ్లలేని పరిస్థితి. అసెంబ్లీ ఫలితాలు వెలువడిన నెల రోజుల తర్వాత ఎట్టకేలకు జేసీ కుటుంబం తాడిపత్రికి చేరుకుంది. జేసీ ప్రభాకర్ రెడ్డి సోదరి మరణంతో జేసీ కుటుంబం తాడిపత్రిలోకి అడుగు పెట్టింది. తాడిపత్రిలో జేసీ ఫ్యామిలీ ఎంట్రీ తో.. ఇక మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎంట్రీ ఎప్పుడు అనుకుంటున్నారు వైసీపీ కార్యకర్తలు. ఇప్పటికే జేసీ కుటుంబం తాడిపత్రికి రావడం, ఇక పెద్దారెడ్డి కూడా కోర్టు ఆదేశాలు, ఆంక్షలు సడలిస్తే తాడిపత్రిలోకి వస్తే పరిస్థితి ఏంటి అని నియోజకవర్గంలో చర్చ జరుగుతుందిదాదాపు 45 రోజులు తర్వాత జేసీ కుటుంబ సభ్యులు తాడిపత్రిలో కాలు మోపారు. ఎన్నికల సందర్భంగా చెలరేగిన హింసాత్మక ఘటన నేపథ్యంలో తాడిపత్రి వెళ్లకుండా ఆంక్షలు విధించింది హైకోర్టు. జేసీ ప్రభాకర్ రెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి లకు హైకోర్టు బెయిల్ పొడిగిస్తూ వచ్చింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు తాడిపత్రికి వెళ్లొద్దంటూ ఆంక్షలు విధించింది. దీంతో 45 రోజులపాటు తాడిపత్రి విడిచి ఈ రెండు కుటుంబాలు బయటే ఉంటున్నాయి. అయితే జూన్ నెల 30వ తేదీన జేసీ ప్రభాకర్ రెడ్డి సోదరి సుజాత అకాల మరణంతో? జేసీ కుటుంబ సభ్యులు తాడిపత్రికి వచ్చారు.. జేసీ సోదరి సుజాత మరణానంతరం హిందూ సాంప్రదాయం ప్రకారం నిర్వహించవలసిన కార్యక్రమాలు ఉన్నందున హైకోర్టు జేసీ ప్రభాకర్ రెడ్డికి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి బెయిల్ పొడిగిస్తూ జూలై 14 వరకు తాడిపత్రిలో ఉండేందుకు ఆంక్షలు సడలించింది. కారణాలు ఏమైతేనేం జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అశ్వీత్ రెడ్డి తాడిపత్రిలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి ఎప్పుడు వస్తారు అన్న చర్చ జరుగుతుంది. ఒకవేళ హైకోర్టు జూలై 14న జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి లపై తాడిపత్రి రాకుండా ఉన్న ఆంక్షలు ఎత్తివేస్తే, కచ్చితంగా కేతిరెడ్డి పెద్దరెడ్డి తాడిపత్రిలో అడుగుపెడతారు. ఒకవేళ అదే జరిగితే మరలా తాడిపత్రిలో ఎలాంటి పరిస్థితులు నెలకొంటాయన్నదీ టెన్షన్‌గా మారింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చెలరేగిన అల్లర్లు చూస్తే తాడిపత్రిలో ఒక యుద్ధ వాతావరణం తలపించింది. టీడీపీ, వైసీపీ వర్గీయులు ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకోవడం, పోలీసులు బాష్పవాయు ప్రయోగించడం, వందల సంఖ్యలో కేంద్ర బలగాలు తాడిపత్రిలో మోహరించి, పరిస్థితిని కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించింది. ఆఖరికి జేసీ కుటుంబం, కేతిరెడ్డి కుటుంబం తాడిపత్రి విడిచి వెళితే గాని పరిస్థితి అదుపులోకి రాలేదు. వందల సంఖ్యలో టీడీపీ, వైసీపీ నాయకులు కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి. వందల సంఖ్యలో రౌడీషీట్లు ఓపెన్ అయ్యాయి. ఇంకా అనేకమంది అల్లర్లలో పాల్గొన్నవారు పరారీలో ఉన్నారు. పోలీసులు వారి కోసం ఇప్పటికీ గాలింపు చేపట్టారు. 45 రోజులు పాటు నివురు గప్పిన నిప్పులా ఉన్న తాడిపత్రి.. జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కోర్టు ఆదేశాలతో తాడిపత్రికి రావడంతో పోలీసులు ముందస్తుగానే అలెర్ట్ అయ్యారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్ద అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటి వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. జూలై 14 వ తేదీ తర్వాత ఆంక్షలు సడలిస్తే మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కూడా తాడిపత్రికి వస్తే ఎలాంటి పరిస్థితిని ఎదుర్కొనేందుకు పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. దీంతో తాడిపత్రిలో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయం స్థానిక ప్రజల్లో ఇంకా కళ్ళ ముందు కదులుతూనే ఉంది. ఎన్నికల సందర్భంగా చెలరేగిన అల్లర్లు తాలూకా దృశ్యాలు వారి మదిలో మెదులుతూనే ఉంది. మొత్తం మీద తాడిపత్రిలో మంటలు ఇప్పట్లో చల్లారేటట్లు కనిపించడం లేదు.

# కొడాలి నానికి బ్యాడ్ డేస్



విజయవాడ, జూలై 8,మాజీ మంత్రి కొడాలి నానికి బ్యాడ్ డేస్ మొదలయ్యాయి. ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆయనకు కష్టాలు ప్రారంభమయ్యాయి. ఏపీలో చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆయన కాలి వద్ద ఉండిపోతానని.. బూట్లు తుడుస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. కుప్పంలో చంద్రబాబు ఓడిపోతున్నారని కూడా కామెంట్స్ చేశారు. అయితే కూటమి అంతులేని మెజారిటీతో గెలవడంతో నాని టార్గెట్ అయ్యారు. తెలుగు యువత నాయకులు ఆయన ఇంటికి వెళ్లి మరి సవాల్ చేశారు. కోడిగుడ్లతో సైతం దాడి చేశారు. రాజకీయ సన్యాసం ఎప్పుడు చేస్తావని ప్రశ్నించారు. చంద్రబాబు బూట్లను ఎప్పుడు తుడుస్తావ్ అంటూ ఎద్దేవా చేశారు. అయితే ఇప్పుడు కొడాలి నాని పై కేసులు నమోదవుతున్నాయి. దీంతో ఆయన ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు దూకుడుగా వ్యవహరించారు కొడాలి నాని. చంద్రబాబుతో పాటు లోకేష్ ను టార్గెట్ చేశారు. పవన్ కళ్యాణ్ పై సైతం విరుచుకుపడేవారు. నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేసేవారు. చివరకు తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ను వదల్లేదు. మెగాస్టార్ చిరంజీవి పై సైతం హాట్ కామెంట్స్ చేశారు. అయితే ఇదంతా విజయ గర్వంతోనే చేయగలిగారు నాని. కానీ ఈసారి గుడివాడ ప్రజలు తిరస్కరించారు. దారుణంగా ఓడించారు. అయితే తన అనుచిత ప్రవర్తనతో అందరికీ టార్గెట్ అయ్యారు కొడాలి నాని. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నానిపై ఫోకస్ పెట్టుకుంది. కొడాలి నాని అనుచరులు ఆక్రమించుకున్న 7.66 ఎకరాల స్థలాన్ని తిరిగి యజమానులకు అప్పగించారు. నాని మాటలను నమ్మి వాలంటీర్ పోస్టులకు రాజీనామా చేస్తామని కొందరు ఏకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదయింది. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు గుడివాడలో టిట్కో ఇళ్ల నిర్మాణ ప్రారంభోత్సవాన్ని రాష్ట్రస్థాయిలో నిర్వహించారు. దానికి గాను ప్రజలను సమీకరించారు. ప్రజలకు నిమ్మరసం ఇచ్చేందుకు 28 లక్షల రూపాయల ఖర్చుగా చూపారు. అదే విషయాన్ని బయటపెట్టారు మంత్రి లోకేష్. గుడివాడలో గడ్డం గ్యాంగ్ దారుణాలు ఇవి అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. అయితే తాజాగా కొడాలి నాని పై గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మరో కేసు నమోదు అయింది. తన తల్లి మరణానికి కారణమయ్యారంటూ గుడివాడ ఆటోనగర్ కు చెందిన దుగ్గిరాల ప్రభాకర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కొడాలి నాని పై కేసు నమోదు చేశారు. బేవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, జిల్లా కలెక్టర్ మాధవి లత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని సహకారంతో ప్రయత్నించిన విషయాన్ని ప్రభాకర్ గుర్తు చేశారు.

# తప్పు చేస్తే శిక్ష లేదా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 08 – మహానంది దేవస్థానం లో అపచారం జరిగింది వారికి శిక్ష లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆలయంలో పని చేసే వారికి ఒక న్యాయం.. భక్తులకు ఒక న్యాయమా అని పలువురు ప్రశ్నిస్తున్నారు మహానంది క్షేత్రంలో ఉన్న తాదికారి ఒక్కొక్కరి పట్ల ఒక్కో విదంగా వ్యవహరించడం పలు ఆరోపణలకు తావిస్తోంది.మహానంది దేవస్థానంలో వినాయక నంది ఆలయం ఉంది. నవనందులలో ఒకటిగా విరాజిల్లుతున్న ఈ ఆలయంలోకి పూజారులు తప్పా ఇతరులు లోనికి వెళ్లి పూజలు నిర్వహించడం చరిత్రలో జరగలేదు . అయితేఆలయంలో పని చేస్తున్న ఓ అధికారి దేవస్థానం లో గల వినాయక నందీశ్వర స్వామి వారి గర్భాలయం లో కి ప్రవేశించి అభిషేం చేయటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆ విషయం గురుంచి వార్తల్లోకి వచ్చిన కూడా ఉన్నతాధికారి ఇప్పటి వరకు ఆ ఉద్యోగి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంటే వారి మధ్య ఏమైనా సంభాషణలు జరిగాయా అని భక్తులు చర్చించుకుంటున్నారు. గతంలో పరిచారకులు, అర్చకులు చిన్న చిన్న తప్పులు చేసినవారిని కొంచం కూడా కనికరం లేకుండా ఇళ్ళకి పంపించి నెలలు నెలలు ఇంటికి పరిమితం చేశారు. మరి ఈ అధికారి మీద ఎందుకు అంత ప్రేమాను బంధం అని స్థానిక భక్తులు చర్చించుకుంటున్నారు. ఇదే విషయం గురుంచి విలేకర్లు పలుమార్లు అడిగినా దానిమీద చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అంటున్నారే తప్ప ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆ విషయాన్నే పక్కన పెట్టేశారు. ఇది అనువుగా చూసుకున్న ఆ అధికారి నాకేం కాదు నాకు గుళ్ళో అందరి సపోర్ట్ ఉందని నన్ను ఈఓ కాదు కదా ఎవరూ ఏమీ చేయలేరని నిర్భయంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# చింతలకు మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ఇవ్వాలి

## నంద్యాల బలిజ సంఘం నాయకులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 08– 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం కృషిచేసి ఆరోగ్యం సహకరించకపోయినా 75 సంవత్సరాల వయసులో ఓపిక చేసుకుని మురిపెంగా ముద్దుగా చూసుకునే తన మీసాన్ని టిడిపి ఓడిపోతే సగం త్యాగం చేస్తానని ప్రతిజ్ఞ చేసిన చింతల సుబ్బరాయుడు కి మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ఇవ్వాలని నంద్యాల బలిజ సంఘీయులు కోరుతున్నారు. గతంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా మున్సిపల్ కౌన్సిలర్ గా పని చేశాడు. నంద్యాల రైతు సంఘం నాయకునిగా బలిజ సామాజిక వర్గంలో అధిక సంఖ్యలో బందు వర్గం మరియు పరిచయాలు ఉన్న వ్యక్తి చింతల సుబ్బరాయుడు. సమావేశాలలో తాను చెప్పదలుచుకున్నది ముక్కు సూటిగా చెప్పడం ఆయన నైజం మైకు తనకు ఇవ్వకుంటే వదలడు ఇస్తే కదలడు. మొదటినుండి కూడా మంత్రి ఫరూక్ వెంట బలిజ సామాజిక వర్గ నాయకులు ఉంటారనేది అందరికీ తెలిసిన విషయమే... నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఒక్క సంవత్సరమైనా పనిచేయాలని చింతల సుబ్బరాయుడు చిరకాల కోరిక నంద్యాల ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి అయిన తన చిన్ననాటి మిత్రుడు ఇప్పుడైనా తన చిరకాల కోరికను తీరుస్తాడని ఆశతో ఎదురుచూస్తున్నారు. గతంలో చైర్మన్ ప్రమాణ స్వీకారం దగ్గర దగ్గరికి వెళ్లి అప్పటి రాజకీయాల దృష్ట్యా ఆ పదవిని పొందలేకపోయాడు..

# మర్చిపోలేని మహనీయుడు వైయస్సార్

నందిగామ జూలై08 ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మరిచిపోలేని మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు జగ్గయ్యపేట పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు సామినేని ఉదయభాను స్వగృహం నుండి బైకులతో ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని విలియంపేట చిన్న సెంటర్ కోదాడ రోడ్డు బస్టాండు విజయవాడ రోడ్డులలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు స్థానిక పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వేల కోట్ల రూపాయల వెచ్చించి సాగు తాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి 80 శాతం మేర పనులు పూర్తి చేశారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. రైతు రుణమాఫీ డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ రుణాలు 108 104 అంబులెన్స్ ఫీజు రీయంబర్స్మెంట్ తో పాటు పలు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పార్టీలకతీతంగా తెలుగు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు.

# ఘనంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 08–టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో విగ్రహాలు, శిలాఫలకాలవిధ్వంసకర విషసంస్కృతికి నాందిపలికారని, ఇది మంచి పద్ధతి కాదని ఇప్పటికైనారాష్ట్రాభివృద్ధిపై దృష్టి సారించాలని మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్‌చైర్

## టీడీపీ నాయకుల విధ్యంసకర విషసంస్కృతికి చరమగీతం పాడండి మాజీ ఎంపీ పోచా, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్

పర్సన్ మాబున్నీసా హితవుపలికారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రిడా.వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకుకొని స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మున్సిపల్‌చైర్పర్సన్ మాబున్నీసా, డా.శశికళారెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, కల్లూరి రామలింగారెడ్డి,డా.రాకేష్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ శవాలి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానుల మధ్య డా.వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా డా.వైఎస్సార్ నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పట్టణంలోని డా.వైఎస్‌రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహానేతడా.రాజశేఖరరెడ్డి ఆశయాలను సాధించేందుకు ప్రతి వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు కృషిచేయాలని, మహానేత యొక్క సూర్తిదాయకమైన జీవితం ఆదర్శం. తీసుకోవాలని కోరారు.

# సమస్యల పరిష్కార కోసం కలెక్టర్ కు 123 అర్జీలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 08–ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన విన్నతులను వేగవంతంగా నాణ్యతతో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి123 ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యలను క్షుణ్ణంగా లబ్ధిదారునికి వివరిస్తూ ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి పరిస్థితుల్లో బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారుప్రజా సమస్యల పరిష్కారానికి తాను అత్యధిక ప్రాధాన్యత నిస్తానని సమస్యల పరిష్కారంలో విఫలమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. సమస్యను పరిష్కరించే విధానాన్ని తాన లోతుగా పరిశీలిస్తానని... అర్జీదారునికి ఇచ్చిన ఎండార్స్మెంట్ స్పష్టంగా అర్థమయ్యే విధంగా ఉండాలన్నారు. నిర్ణీత గడువు దాటి అర్జీలు ఎందుకు వెళ్తున్నాయని మండల కార్యాలయాల్లో ఏమి పనులు జరుగుతున్నాయని ఆమె ప్రశ్నిస్తూ బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ తెలిపారు.పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టంకు భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులే అధికంగా వస్తున్నాయని క్షేత్రస్థాయిలో విఆర్ఓ, మండల స్థాయి వ్యవస్థ సరిగా పనిచేయడం లేదనే విషయం వ్యక్తమవుతోందన్నారు. జిల్లా కేంద్రానికి అధికంగా వినతులు



వస్తున్నాయంటే మండల, డివిజన్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం లేదా అని ఆమె ప్రశ్నించారు. పనితీరు మెరుగుపరచుకొని జిల్లా కేంద్రానికి ఆయా మండల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, ఆర్డీఓలు అన్ని ప్రభుత్వ సెక్టార్ల అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు.ఇంకా ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు

# అభివృద్ధికి అడ్డొస్తే తొక్కుతా: బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 08–అభివృద్ధికి ఎవరు అడ్డుగా నిలిచినా తొక్కుకుంటూ ముందుకు సాగుతామని, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్దే లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు .నంద్యాల పార్లమెంట్ సభ్యురాలుగా ఘన విజయం సాధించి తొలిసారి సొంత గడ్డ నందికొట్కూరుకు వచ్చిన డాక్టర్ . బైరెడ్డి శబరికి అపూర్వ ఘన స్వాగతం లభించింది.సోమవారం నందికొట్కూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బైరెడ్డి కాంప్లెక్స్ కు ఎంపీ . బైరెడ్డి శబరి చేరుకోగానే వేలాది మంది టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు ఎదురేగి భారీ గజమాలతో స్వాగతం పలికి సత్కరించారు.బైరెడ్డి కాంప్లెక్స్ లోని టీడీపీ కార్యాలయం నుంచి ఓపెన్ టాప్ వాహనంపై మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి, బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు . కాకరవాడ చిన్న వెంకటస్వామి వేలాదిగా తరలివచ్చిన అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.డప్పు వాయిద్యాలు, మేళా తాళాలు, భజనలు, వివిధ వేషాధారణ నృత్యాల ఆనందోత్సవాల పండుగ వాతావరణం మధ్య కేజి రోడ్డు గుండా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం సెంటర్ కు చేరుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి శబరి ల భారీ కటౌట్లు, బ్యానర్లు, ఫ్లెక్సీ లతో నందికొట్కూరు పట్టణం పసుపు మాయం అయింది.పటేల్ సెంటర్ లో జరిగిన బహిరంగసభలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శబరి విజయానికి కృషి చేసిన మీ అందరికి పేరు పేరునా ధన్యవాదములు అన్నారు. శబరి వ్యక్తి కాదు శక్తి అని ఇటీవల పార్లమెంట్ వేదిక ద్వారా నిరూపణ అయిందన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో కొందరు చిల్లర రాజకీయాలు మొదలుపెట్టారు, వారికీ ప్రజలే గుణపాఠం చెబుతారని బైరెడ్డి స్పష్టం చేశారు. తనపైన, తన కూతురు శబరిపై చంద్రబాబుకు లేనిపోని అవాస్తవాలు చెప్పారని, అది లెక్క చేయకుండా శబరికి నంద్యాల ఎంపీ టిక్కెట్ ఇచ్చారని, మీ అందరి దీవెనలతో శబరి ఎంపీ గా విజయం సాధించారన్నారు. మీ కష్టాలు తొలగించేందుకు శబరి పనిచేస్తుందని బైరెడ్డి హామీ ఇచ్చారు. అభివృద్ధికి సహకరించండి, అవినీతికి పాల్పడితే, ప్రజలను పిడిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేదిలేదని, తాట తీస్తానని బైరెడ్డి హెచ్చరించ్చారు. జై తెలుగుదేశం, జై ఎన్టీఆర్ , జై చంద్రబాబు అంటూ బైరెడ్డి నినదించడంతో ఒక్కసారిగా వేలాది గొంతులు కలిసి నినాదాలు చేయడంతో కేజీ రోడ్డు దద్దరిలింది. ఎవరికీ భయపడవద్దు మీకు ఏ కష్టం వచ్చినా మీ బైరెడ్డి ఉన్నాడని మరువవద్దు అని భరోసా ఇచ్చారు.నంద్యాల ఎంపీ . బైరెడ్డి శబరి మాట్లాడుతూ దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడా చూడని, చేయని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులకు, వితంతు, వంటరి మహిళలకు రూ.4 వేలు, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు పెంచి ఉద్యోగుల నెల జీతం లా వారి ఇంటి వద్దకే పింఛన్ అందించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికే దక్కిందన్నారు. తన విజయానికి కృషి చేసిన పార్లమెంట్ పరిధిలోని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదములు అని శబరి అన్నారు. మీ సేవకురాలిగా పార్లమెంట్ పరిధిలో పనిచేస్తానని శబరి హామీ ఇచ్చారు. అనంతరం భారీ ర్యాలీగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటికి వెళ్ళగా ఎంపీ గా విజయం సాధించి తొలిసారి పుట్టింటికి వచ్చిన బైరెడ్డి శబరికి మహిళలు దిష్టి తీసి, హారతి పట్టి ఆడపడుచును ఇంట్లో కి ఆహ్వానించారు.

# పట్టణం బాట పట్టిన పల్లె కుక్కలు

## జాగ్రత్తగా ఉండాలని సూచించిన డాక్టర్ అంకిరెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 08– చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల్లో కుక్కల ను ఆటోలో తీసుకు వచ్చి పట్టణంలో వదులుతున్నారని సమాచారం అందిందని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం మున్సిపల్ కార్యాలయం లో మాట్లాడుతూ పట్టణంలో వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పశువైద్య శాలల్లో పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకా వేసినట్లు తెలిపారు . కుక్కల దాడిలో గాయపడిన వారికి పలు సూచనలు చేశారు. కుక్క కాటు, పిచ్చి కుక్క కరచినప్పుడు దాని లాలా జలములో ఉండే "రేబిస్ వైరస్" క్రిములు మానవ శరీరములోనికి గాయం ద్వారా ప్రవేశించును. గాయములోతును బట్టి మెదడు నుండి దూరమును బట్టి ఒకటి నుండి మూడు నెలలలోపల ఆవ్యక్తికి రేబిస్ వ్యాధి వస్తుందన్నారు . వ్యాధి సోకిన తరువాత వ్యాధి లక్షణాలు కనిపించిన మూడు నుండి నాలుగు రోజులలో రోగి మరణిస్తాడని తెలిపారు ."ప్రథమ చికిత్స" – సబ్బు వేడి నీళ్ళతో వెంటనే గాయాన్ని బాగా శుభ్రపరచాలని తెలిపారు .గాయము నుండి రక్త స్రావం జరగనివ్వాలి దీని వలన రేబిస్ వైరస్ కొంత వరకు బయటకు వస్తుందన్నారు .గాయంపై కట్టు కట్టరాదని తెలిపారు





."తీసుకోవలసిన జాగ్రత్తలు" – పిల్లలను కుక్కలకు దూరంగా ఉంచాలన్నారు. కుక్కలను రెచ్చుకొట్టకూడదు.చిన్న పిల్లలున్న తల్లి కుక్కకు దగ్గరగా అసలే వెళ్ళరాదు.కరచిన కుక్క పిచ్చిదైనా, మంచిదైనా "రేబిస్ వ్యాధి రాకుండ యాంటి రేబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు

## ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కృషిచేస్తా

ఏలూరు,( జూలై 8 : గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా నగరంలో అభివృద్ధి పడకేసిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మండిపడ్డారు. పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని సిబ్బందిని ఆయన హెచ్చరించారు. ఏలూరులోని 4వ డివిజన్‌లో నీటమునిగిన రోడ్లను, ఆ ప్రాంతంలో తాండవిస్తోన్న అపారిశుద్యాన్ని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే చంటి ఆయా పరిస్థితులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ప్రతినిత్యం కృషిచేస్తున్నారు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకోవడం, వెనువెంటనే నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాలకు చేరుకోవడం, అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ వస్తున్నారాయన. దీంతో ఎమ్మెల్యే బడేటి చంటి స్పందనపై ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఏలూరు 4వ డివిజన్‌లో ఎమ్మెల్యే చంటి సుడిగాలి పర్యటన చేశారు. ఆ డివిజన్‌లో వర్షపు నీటితో నిండిపోయిన రోడ్లపై స్వయంగా నడుచుకుంటూ వెళ్ళిన ఎమ్మెల్యే చంటి, స్థానిక ప్రజలనడిగి సమస్యలను తెలుసుకున్నారు. నేనున్నానంటూ భరోసా కల్పించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190